UNIVERSAL LIBRARY
OU_204895
UNIVERSAL LIBRARY

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T82/562K Accession No. T5596

Author

Title

This book should be returned on or before the date last marked below

పబ్లిషర్స్

పైడి వెంకట్రావు

కె. మల్లిఖార్జున్


# వెలుగు


ఎడిటర్

శ్రీ శివరావు



ఆర్టిస్టు

ఎ. వెంకటేశ్వర్రావ్

ప్రింటర్సు

శ్రీనివాస ప్రెస్

డిస్ట్రిబ్యూటర్స్

కర్రా మావుళ్ళయ్య

రాజమండ్రి

# ఆశయం

రాను రాను సారస్వతం ప్రజానీకానికి దూరమై పోతోంది. నేటి భావకవిత్వం సమాన్య ప్రజానీకం చదివితే అర్థం కావడం లేదు. తీరా కష్టపడి అర్థంచేసికొంటే — ప్రణయఘోషా — ప్రేయసీ విలాపాలూ !

నేటి ప్రపంచ ప్రళయ ఘోషలో ఆకలిమంటలో కుమిలిపోయే ప్రజానీకానికి యీ ప్రేయసీ విలాపాలు ఏం రుచిస్తాయి ?

ఆకలిమంటల్ని ఎలుగెత్తిచాటే గేయాలు — వర్గ చైతన్యాని కలిగించే కవిత్వం — యీ అరాజకాన్ని రూపుమాపే రచన — ఉన్నతవిజ్ఞానాన్ని చేకూర్చే సాహిత్యం — శాశ్వతశాంతిని నెలకొల్పే సారస్వతం — యీరోజు మనకు కావాలి — అటువంటి సారస్వతం కోసరం ప్రయత్నిద్దాం—

కాలెపు మల్లిఖార్జున్ రావు



శ్రీ.శ్రీ.

పతితులార
భ్రష్టులార
బాధాసర్పదష్టులార
బ్రదుకు కాలి
పనికి మాలి
శని దేవత రథచక్రపు
టిరుసులలో పడినలిగిన
దీనులార
హీనులార
కూడులేని
గూడులేని
పక్షులార భిక్షులార
సౌఖ్యాలవలన పరిచ్యుతులా

జనులవలన తిరస్కృతులు
వంశానికి బహిష్కృతులు
జితాసువులు
చ్యుతాశయులు
హృతాశ్రయులు
హతాశులై
ఏడవకండేడవకండి
మీరక్తం కలగి కలగి
మీనాదులు కదలి కదలి
మీప్రేవులు కనలి కనలి
ఏడవకండేడవకండి

ఓ వ్యథావి విష్టులార
ఓ కథావశిష్టులార
పతితులార
భ్రష్టులార
బాధాసర్పదష్టులార
ఏడవకం దేడవకండి
వస్తున్నా యొస్తున్నాయి
జగన్నాథ
జగన్నాథ
జగన్నాథ రథచక్రాల్
జగన్నాథుని రథచక్రాల్
రథచక్రాల్
రథచక్రాల్ రథచక్రాల్
వస్తున్నా యొస్తున్నాయి

శ్రీ శ్రీ

పతి తులార

భ్రష్టులార

మెయిల్ దారిని

బయల్దేరిన

రథచక్రాల్ రథచక్రాల్

వొస్తున్నా యొస్తున్నాయ్

మీకోసం వస్తున్నాయ్

సింహాచలం కదిలింది

హిమాలయం కరిగింది

వింధ్యానగరం పగిలింది

సింహాచలం

హిమాచలం

వింధ్యాచలం సంధ్యాచలం

మహానగా లెగురుతున్నాయ్

మహారథం కదులుతున్నది

ఘూర్ణమాన

ఘూర్ణమాన

దీర్ఘమాన గిరిశిఖరాల్

గిరగిరగిర తిరుగుతున్నాయ్

పతితులార

భ్రష్టులార

బాధాసర్పదష్టులార

రారండో రండో రండి

ఊరవతల నీరింకిన

[illegible]

చెరువుపక్క చెట్టునీడ
గోనెలతో కుండలతో
ఎటుచూస్తే అటుచీకటి
అటుదుఃఖం పటునిరాశ
చెరసాలల ఉరికొయ్యల
కాలువలో ఆత్మహత్య
దగాపడిన తమ్ములారా
మీబాధలు నేనెరుగుదును
పదలో కడు
జచిలో పెను
చలిలో తెగనవసికుములు
మీబాధలు మీగాధలు
అవగాహన నాకవుతాయి

పతితులారా
భ్రష్టులారా
దగాపడిన తమ్ములారా
మీకోసం కలంపట్టి
ఆకాశపు దారులంట
హడావుడిగ వెళిపోయే
అరుమకొంటు వెళిపోయే
జగన్నాధుని రథచక్రాల్
రథచక్రప్రళయఘోష
భూమార్గం పట్టిస్తాను
భూకంపం పుట్టిస్తాను.

శ్రీశ్రీ

నట ధూర్జటి
నిటలాక్షి పగిలిందట
నిటలాగ్ని రగిలిందట
నిటలాగ్ని
నిటాలార్చి
నిటాలాక్షి చటాలుమని
ప్రపంచాన్ని భయపెట్టింది
అదె ఝూం ఝూం
ఫుటక్ ఫటక్
హింస రచన
ధ్వంస రచన
ధ్వంస రచన
హింస రచన
విషవాయువు
మరఫిరంగి
టార్పిడో టోర్నాడో
అది విలయం
అది సమరం
అటో యిటో తెగిపోతుంది
సంరంభం
సంక్షోభం
సమ్మర్దన సంఘర్షణ
హాలాహలం పొగచూరింది
కోలాహలం చెలరేగింది
పతితులార
భ్రష్టులార
ఇది సవనం

అయిత్త

ఇది సమూహం
ఈ యెగిరిన యినుపడేగ
ఈ పండిన పంటపంట
ద్రోహాలను తూలగొట్టి
దోషాలను తుడిచిపెట్టి
స్వాతంత్ర్యం సమభావం
సౌభ్రాత్రం
సౌహార్దం
పునాదులై ఇళ్ళులేచి
జనావళికి శుభంపూచి
శాంతి శాంతి కాంతి శాంతి
జగమంతా జయిస్తుంది
ఈ స్వప్నం నిజమవుతుంది
ఈ స్వర్గం ఋజువవుతుంది
పతితులార భ్రష్టులార
బాధాసర్పదష్టులార
దగాపడిన తమ్ములార
ఏడవకండేడవకండి
వచ్చేశాయ్ వచ్చేశాయ్
జగన్నాథ
జగన్నాథ
జగన్నాథుని రథచక్రాల్
రథచక్రాల్
రథచక్రాల్
రథచక్రాల్ రథచక్రాల్
రారండో రండో రండి
ఈలోకం మీదేనండి
మీరాజ్యం మీరేలండి.

శ్రీశ్రీ

# చెదపురుగుల ఆహారసమస్య

"వెలుగు"

మల్లాది వెంకటకృష్ణశర్మ.

'కావలెను- నేను వ్రాసిన పద్యగద్యాత్మక గ్రంథములు కంఠతాపెట్టి నన్ను పొగడుటకు వేలకొలది ప్రజలు కావలెను వారివారి స్తోత్రపాఠములకు తగ్గట్టు జీతములు ఏర్పాటు చేయుదుము.

వలయువారు—

బ్రహ్మాండ గ్రంథమాల, పసందువీధి
బారికపేటపోస్టు, వయా-కక్కుర్తి.

లోకనాథం ప్రకటన చదివాడు- మళ్లా మళ్లా చదువుకున్నాడు- వెంటనే అప్లికేషన్ పంపాలని భావించాడు- స్వయంగా బయలుదేరి వెళితే సందిగ్ధావస్థలో పడ్డాడు. నిరుద్యోగ సమస్య పరిష్కరించి జీవనదానం చేసే కవులు జన్మించడం, కవులలో దాతల శాఖ నూతనంగా ఏర్పడడం అభ్యుదయ మనీభావించాడు- పత్రికలో మహాకవుల తిరగ వేశాడు.

'కావలెను నాచే రచింపబడి అచ్చువేయబడి బీర్వాలలో చెదపురుగులవల్ల చెడిపోవుచున్న పుస్తకములు దులిపి ప్రతిదినము ఎండబెట్టి బీర్వాలలో సర్దుచుండుటకు ఉభయభాషా, విద్వాన్ పరీక్షలు ప్యాసైన పండితులు ఆరుగురు కావలెను—

బ్రహ్మాండ గ్రంథమాల,
డింగ్ వీధి— డింగ్ పోస్టు— వయా డింగ్.

లోకనాథం మళ్ళా మొదటి ప్రకటన చదువుకున్నాడు. అందులో విద్వాన్ ఉభయభాషా ప్రవీణాది షరతులులేవు. కనక మొదటి ప్రకటన తనకు అనుకూలంగా ఉన్నట్టు భావించాడు- మరోపుట తిరగవేశాడు.

'కావలెను. చెదపురుగులను సంహరించి మన పవిత్ర గ్రంధములను కాపాడుటకు మందు కావలెను. అట్టిమందు కనిపెట్టినవారిని సన్మానించి వెయ్యిన్నూటపదహార్లు బహుమానం యిచ్చుటయేగాక మందులమార్తాండ బిరుదుకూడా యివ్వబడును.

అంతాడిట్టో......

లోకనాథం ఈజీఛైరుకు చేరబడి ఆలోచన ప్రారంభించాడు- ఆరేళ్ళనుంచి బి. ఏ. పేసై నిరుద్యోగ సమస్యకు గురియై ఉద్యోగం కోసం ఆఫీసర్లతో హోరాహోరి పోరాడుతూన్న లోకనాథానికి ప్రకటనలు అంతులేని ఆశకల్పించినై. గ్రంధమాలవాళ్ళు లోకనాథాన్ని మూడు విధాలుగా ధనసహాయంచేసి గౌరవించదానికి దారిచూపించారు. ఆలోచించి ఆలోచించి చెదపురుగులను సంహరించేమందు తాను కనిపెట్టి ప్రపంచగ్రంధ సంరక్షణంచేసి కీర్తి సంపాదించాలని నిశ్చయించుకున్నాడు. ఎందుకైనా తనఅర్ధాంగి సలహా తీసుకోవడం మంచిదని ఒక్కసింహగర్జన చేశాడు- ఆఅరుపుతో సుబ్బులు మెరుపులాగ ఆతనికళ్ళముందు మెరిసింది. ఒకసారి ఆమెను ఆపాదమస్తకం చూచి ఆవేశంతో ప్రకటనలు మూడూ చదివి వినిపించారు-

'ఈమూడూ విన్నావుకదా? నాకీమూడింట్లో తగిందిచెప్పు'

"మీకు మొదటి ప్రకటనే బాగుంటుంది- పద్యాలు కంఠతాపెట్టగలరు- ఆపద్యాలువ్రాసిన కవిని పొగడగలరు"

కృష్ణశర్మ

పెర్రిదానా అందులో ఎంతకష్టం ఉందో నీకేం తెలుసు। స్టేజీమీద బందా బ్రదర్‌లాగ పద్యాలు చదువుతానుకాని వాటి అర్థం నాకేంతెలుసు? పద్యాలు పాడటం నావొంతు- అర్థం తెలిసి సంతోషించడం ఆడియన్సు వొంతు."

"మీరు రెండో ప్రకటనకి పనికిరారు— ఉభయభాషా ప్రవీణవిద్వాన్ పేస్సైతేగాని చెదపురుగులు దులిపి పుస్తకాలు ఎండలో పెట్టడానికి పనికి రారట "

అందుకే చెదపురుగులను సంహరించే మందుకనిపెట్టి సన్మానాలూ బహుమతులూ బిరుదులూ సంపాదించడానికి నిశ్చయించుకున్నాను"

'ఆమందు కనిపెట్టడానికి డబ్బుకావాలేమో'

'డబ్బు బ్రహ్మాండ గ్రంథమాలవాళ్లే భరిస్తారు-"

వెంటనే కాగితంతీసి ఉత్తరం ప్రారంభించాడు—

"చూడండి మీరీమందు కనిపెట్టగలరన్న ధైర్యంవారికి కలుగుతే కాని డబ్బు పంపుతారా?"

'ఔను ఇదీ నిజమే- ఇదివరకు ఇలాటిమందులు కనిపెడుతూ వున్నట్టువాళ్ళకి తెలియాలి- కనక కొన్ని బిరుదు విశేషాలు ముందు తగిలిస్తాను."

"ఈబిరుదులు ఎవరిచ్చారని అడుగుతే"

'నాభార్యయిచ్చిందని చెప్తాను, అంతగాఐస్తె కీర్తిశేషులైన బుర్రా శేషగిరిరావుగారు మందుల కోవిద, మందుల వినోద అని బిరుదు ఇచ్చారంటాను।"

ఉత్తరం వ్రాశాడు.

'బ్రహ్మాండ గ్రంథమాలవారికి శ్రీ శ్రీ మందులనాక సింహ, మందుల మహావీర, మందుల సరస్వతి, మందులభాషా

భూడాదు

ప్రసిద్ధ, మంత్రుల మహాత్మ్య ఇత్యాది శతాధిక బిరుద విరాజిత దుంపా అప్పారాయు పుత్ర లోకనాథం వ్రాసుకున్న ఉత్తరం——

అయ్యా, ఆర్ అమ్మా!

డింకీ పత్రికలో మీరు ప్రకటించిన ప్రకటన చదివితిని. చెదపురుగులను సంహరించుటకు అద్భుతమైన మందు రసాయనశాస్త్రము ననుసరించి నేను తయారు చేయగలను. అందులకు వెయ్యిరూపాయలు ఖర్చులగును. వెంటనే వెయ్యి రూపాయలూ తమరు పంపవలెను. నేటి మొదలు నెల దినములలోగా మీకు మందు తయారుచేసి యిచ్చెదను. నేను తయారుచేయజాలనప్పుడు మీడబ్బు మీకు వాపసు చేయుటకు నేనూ నా భార్యాజన ఇష్టరమూ అంగీకరించుచున్నాము.

ఇట్లు

డి. లోకనాథం బి. ఎ. వ్రాలు.

"నువ్వుకూడా సంతకం చెయ్యి"

"నాసంతకం ఎందుకంటే"

"వాళ్ళు నమ్మవద్దూ పీడు సన్యాసి వెధవకాడూ— పెళ్ళాం పిల్లలూ పిచికా మేకా ఉన్నవాడే— కనుక డబ్బు పంపినా పోదన్న నమ్మకం కలుగుతుంది చూడు"

సంతకం చేయించి ఉత్తరం పోస్టు చేశాడు. నాలుగు దినాలనాడు జవాబువచ్చింది.

కృష్ణశర్మ

"మా జమీందారు కవిసార్వభౌములు, వారి అఖండ పాండిత్యమును అర్థం చేసుకొని వారిగ్రంథాలలో సారస్యం గ్రహించే శక్తి, ఆంధ్రులకు లేకపోవుటచేత వారిగ్రంథములు అలాగే ఉన్నవి. వారు శతాధిక గ్రంథాలు వ్రాశారు— శతసహస్ర ప్రతులు బీర్వాలలో చెదపట్టుచున్నవి. శ్రీజమీందారువారు మీరుకోరినట్లూ మందుకనిపెట్టి నిమిత్తం వెయ్యి రూపాయలూ పంపినారు కనుక త్వరలో మందుకనిపెట్టి— చెదపురుగుల బారినుండి శ్రీ జమీందారుగారి గ్రంథములనే గాక ప్రపంచసాహిత్యమునే కాపాడమని కోరుచున్నాము."

డింకీపత్రికలో పెద్ద అక్షరాలలో—

"చెదల సంహారిణి— మీగ్రంథములను, మీకాగితములను కాపాడుకొనుడు. రసాయనశాస్త్రజ్ఞుడు మందులమహాశాస్త్రాధి శతాధిక బిరుద విరాజితులు శ్రీ శ్రీ దుంపాలోకనాథంగారు...జమీందారు వారిచే ప్రోత్సహింపబడి చెదపురుగులను నిర్మూలించే మందు కనిపెట్టించుచున్నారు. గ్రంథాలయములకూ గ్రంథమాలలకూ మహోత్తరుణము—

పలయువారు—

బ్రహ్మాండగ్రంథమాలకు వ్రాయుడు.

లోకనాథానికి వెయ్యిరూపాయిలు చెక్కువచ్చింది. తక్షణం చెంతులో చెక్కుమార్చి, భార్యకో డజను చీరలూ రెండు డజన్ల గాజులూ— తనకో కొన్ని ధోవతులూ నగ్గెరా— ఇంటిసామాన్లూ— ఇతోధికంగా

ఖర్చు

బార్యకు లోలక్కులూ ఉంగరం తెచ్చి భార్యముందు పెట్టాడు. హిందీ, ఇంగ్లీషు పత్రికలలో తాను మందుకనిపెడుతూన్నట్టు ప్రకటన పడింది. లోకనాధానికి ఇంగ్లండు అమెరికా ఫ్రాన్సు జర్మను జపాన్ మొదలైన విదేశాలనుండి అతని సైన్సు కీశక్తిని అభినందిస్తూ- పోస్సెస్కోనం శత వరంపరగా ఉత్తరాలు వస్తున్నై- ఆంధ్రదేశంలో, పుస్తకాల వర్తకులూ గ్రంథాలయాలూ- గ్రంథమాలలవారూ తెగవ్రాస్తున్నారు- లోకనాధం ఇంకా పనిప్రారంభించలేదు- లోకనాధానికి రానురాను బాధ్యత ఎక్కువై పోయింది- నలుమూలలనుంచీ వత్తిడి- మందుకనిపెట్టక తప్పనిసరి వచ్చింది- జమిందారుగారు స్వయంగా బయలుదేరివచ్చి- ఎంతవరకుపని జరిగిందో తెలుసుకుందుకు రాబోతున్నారు.

లోకనాధం నాలుగుసీసాలు, నాలుగుబాల్చీలూ- కొంతగాజు సామగ్రీ గదిలో పేర్చి కొన్నిసీసాల్లో తలనూనే, ఆముదం- నూనే- వెన్నమొదలైన పదార్థాలుపెట్టి వచ్చిపోయేవారికి తనరీసెర్చి గురించి చెబుతూదినాలు గడుపుతున్నాడు.

లోకనాధం మందుకనిపెట్టేమార్గాన్ని అన్వేషిస్తున్నాడు.

'ఆహా యుద్ధంలో మనుష్యులను చంపడానికి ఇన్నిమారణ యంత్రాలు ఎలాగకనిపెట్టారో కదా? చెదపురుగుల్ని చంపడానికి యంత్రము కనిపెట్టలేకుండా ఉన్నాను."

మరునాడు జమిందారుగారు లోకనాధానికి రిజిష్టరీఉత్తరం ఇచ్చారు,

"మీరు చెదపురుగులనుచంపేసేట్టమందు కనిబెడతామని మానుండి నెల దినాలకిందట వెయ్యీరూపాయిలుపుచ్చుకున్నారు. ఇంతవరకు మీరు అట్టిమందును కనిపెట్టియుండలేదు. ఈఉత్తరమందినవెంటనే అనగా వారముదినములలోగా

మీరు మందుకనిపెట్టిపంపవలెను. లేనప్పుడు మీరు తెలియ జేసినట్లు మా వెయ్యిరూపాయలూ తిరిగి పంపవలెను- అట్లు చేయలేనప్పుడు మీపై కోర్టులో క్రిమినైనచర్య జరిగించ బడును.

లోకనాథానికి తలగిర్రున తిరిగిపోయింది. తాను కొన్న గుడ్డలూ వస్తువులూ అతనియెదురుగా నించొని అస్పష్టంగా ఏమిటో ప్రశ్నిస్తున్నాయి. కుర్చీకి చేరబడిపోయాడు— ఎదురుగా వేలూలక్షలూ చెదపురుగులు కనిపించాయి అన్ని చెదపురుగులూ ఒకపెద్ద పురుగుగా మారి అప్రదేశాన్ని ఆక్రమించి లోకనాథానికి ఎదురుగా నించుంది. లోకనాథం భయకంపితుడైపోయాడు. "శతృవు- శతృవు" హాహాకారం చేశాడు చెదపురుగు లోకనాథాన్ని సమీపించి కళ్ళు గిరగిరా త్రిప్పుతూ ఉరుములు ఉరిమినట్టు ధ్వనిచేస్తూ—

'ఓరా రాస్కెల్ మా జాతిని నిర్మూలించే మందు కనిపెడతావా?' లోకనాథం- విశ్వరూపం ధరించిన చెదపురుగును చూచి భయపడ్డాడు. 'మేము మానవజాతికి ఎంతసేవ చేస్తున్నామో గ్రహించావా!' లోకనాథం కాస్త ధైర్యంతో....

"మాపవిత్ర గ్రంథాలను ధ్వంసచేసి, మాసాహిత్యాన్ని సర్వనాశనం చేస్తున్న మీరు మాకు శత్రువులు"

'ఏమిటీ! పవిత్రగ్రంథాలా! మాకు పవిత్రాపవిత్ర గ్రంథవిచక్షణ లేనేలేదు.

మీకే భాష సారస్యం తెలుస్తే గ్రంథభక్షణ చెయ్యనే చెయ్యరు చక్కనిగ్లేజు కాగితాలమీద అచ్చువేసి. బైండుచేయించి బీర్వాలలో మేం పుస్తకాలు భద్రపరచుకుంటె అక్షరానికొకటిగా మీరా పుస్తకాల్ని భక్షిస్తున్నారు.'

ఏము

"భాషాసారస్యం భావసారస్యంలేని నిరుపయోగ గ్రంథసంఖ్య హెచ్చుపెరగడంచేతనే మా జనాభా సూరింతలు పెరిగిపోయింది"

"మీవల్ల ఎంతెంతో ఖరీదైన పుస్తకాలు ధ్వంసం అయిపోతున్నాయి, ఏ రైల్వే నవల్లో మీరు తినిఉంటే బాగుండును అలాకాకుండా పుస్తకాల విలువ తెలియకుండా భక్షించడం ధర్మంకాదు."

"పిచ్చివాడా పుస్తకాల విలువ మేం కనిపెట్టినట్టు మీరుకనిపెట్టలేర్రు. రామాయణం భారతం భగవద్గీత మొదలైన పవిత్రగంథాలు నిత్య పారాయణాగా పూజలో ఉంచుకుంటారు. అక్కడికి మేం వెళ్లలేం కొవ్వలివారి రైల్వే పుస్తకాలు చిరిగిపోయే వరకూ ప్రజలచేతుల్లో తిరుగుతూనే ఉంటాయి- ఎటొచ్చీ మీకూ మాకూ ప్రపంచంలో ఎవరికీ యేకాలనికీ పనికీ పనికిరాని విరహగీతాలూ, ఏడుపు కావ్యాలూ ఇత్యాది గ్రంథాలు ఎవరికీ పనికిరాకుండా బీర్వాల్లో మూలుగుతూ ఉంటాయి- పైగా చక్కని గ్లేజు ఫెదర్‌వెయిట్ మొదలైన ఖరీదైన కాగితాలమీద అచ్చువేస్తారు- ఆకాగితాలు మాకు మహాయిష్టం ఏవి మీకు రుచించవో ఆపుస్తకాలు మాకు రుచిస్తాయి.'

'పోనీ కాగితాలు కాకపోతే మరేమైనా తిని జీవించకూడదూ?

కాఫీ— ఇడ్లీ- పెసరట్- దోశ- ఇత్యాది వస్తువులు"

"దేవుడు మాకు దుస్సాహిత్యాన్ని చంపాడడానికే పుట్టించి నిరుయోగగ్రంథ భక్షణమే మాకుక్షి పూర్తికి సృష్టించాడు- నీకేం తెలుసువాటి రుచి- నవ్యసాహిత్య గ్రంథమాలవారి యేడుపుకావ్యాలరుచి మాకు తెలిసినట్టు మీకు తెలీదు. తేలికైన ఫెదర్‌వెయిట్ పేపర్ ఒక్కొక్క ముక్క తింటే బిస్కట్ తిన్నట్టుంటుంది. గ్లేజుపేపర్లు మాకు పనికొచ్చే. ఎ.బి.సి మూడు తరగతుల విటమిన్సున్నాయి. రైల్వే సారస్వత్రగంథాల్లో రచనలవలె కాగితాలుకూడ నీరసంగానే వుంటాయి. అయినా అవి మనకుఅందుబడిలో ఉండవు. నమ్మాళ్వార్సు పుట్టి మాకు భిక్షపెట్టాడు- టిష్ పేపరు కాన్స్టిపేట్ చేస్తుంది.

కృష్ణశర్మ

"ఏమిటంది! ఈగదిలో చూశావా? ఈమందులు పిటితో మీజాతి
నిర్మూలిస్తాను"

'అందులో ఏమున్నాయో నాకు తెలుసు. కామినీ హెరాయిలూ-- గ్లిసరైన్— వెన్నా. నూనే నెయ్యీ! చూపించి దడిపిస్తున్నావా? ఛీకేర్"

"ఆహా! చెదపురుగు నీకెంత పూర్వజ్ఞానం ఉంది? నీకు నమస్కరిస్తున్నాను. అయితే ఈదీనుడు మీతో యుద్ధంచేసి మీజాతిని నిర్మూలించలేడూ?"

"హిట్లరుకూడా మాజాతిని నిర్మూలించలేడు. వాడిటాంకులూ— షెంకులూ మాముందు గడ్డిపోచకు పనికిరావు- తెలుసునా!

'తెలుసుకున్నాను- తెలుసుకున్నాను."

'మీదేశంలో చెలరేగుతూన్న దుస్సాహిత్యాన్ని చీల్చి చెండాడుతూన్నందుకు మీరు నన్ను అభినందించాలి. ఒకలాగ చెయ్యండి. కొంతకాలం రైల్వే సారస్వతం చుక్కమ్మ పుల్లమ్మ ఇత్యాది నమ్మకాల్సిన సాహిత్యం- రోదనం- దీనాలాపం- ఆర్తనాదం మొదలైన నవ్యసాహిత్య పరిచురణాలూ స్టాప్‌చేయించండి. అందువల్ల తిండిలేక మాజాతి కొంత నశిస్తుంది—'

'అప్పుడు పూజ్యమైన గ్రంథాలమీదికి పోతారేమో?"

"నిత్యం వాడుకలోవున్న గ్రంథాల పోలిమేరకు కూడా మేము వెళ్ళము'

"తేంక్యూ?

నిరర్థక సాహిత్యం ఏదేశంలో ఎక్కువగా ఉంటే మేమాదేశంలో ఎక్కువగా ఉంటాం. మరినేను వెళుతున్నాను.

చెదపురుగు రెక్కలొచ్చి గిర్రున ఏరోప్లేనులాగ ఎగిరిపోయింది. మరిపదిదినాలనాడు "కింకీ" పత్రికలో లోకనాథం తన రిసెర్చి ప్రకటించాడు.

[illegible]

'కఠుప్రయాసతో బహువ్యయముతో నేను తలబద్దలుచేసుకొని కనిపెట్టిన చెదపురుగుల సంహారిణి మహాజ్ఞాన సూత్రము ఎట్టిదనగా—

ఈనాడు దేశంలో పనికిరాని చెత్తసాహిత్యం ఎక్కువగా ప్రకటింపబడుతూంది. ప్రజల ఉపయోగంలేని గ్రంథాల సంఖ్య పెరగడంవల్ల చెదపురుగులసంఖ్య అధికమై పోయింది. ఎక్కువ ఖరీదుగల కాగితాలపై నిస్సారమైన రచనలు అచ్చుపడిపోవడం దీనికి ముఖ్యకారణం. గనుక ఆంధ్రులందరూ కట్టకట్టి పట్టుదలతో కొంతకాలము చెత్తపుస్తక ప్రకటన నిరర్థక గ్రంథప్రచురణ మానివేస్తే తిండిలేక చెదపురుగులు వాటంతటఅవే చావగలవు. కనుక మనము దుస్సాహిత్యం పుస్తకరూపం పొందకుండా చెయ్యాలి. ఇంతకు తప్ప వేరే చెదను సంహరించటానికి మందులేదు.

పై ప్రకటన డింకీపత్రికనుండి మరికొన్ని ఇంగ్లీషు పత్రికలలో ప్రకటితమయింది. ఈసూత్రం కనిపెట్టినందుకు వివిధ గ్రంథాలయ సంస్థలు చాలాఅభినందించాయి— సభచేయించి జమీందారువారు వెయ్యినూటపదహార్లూ చెద సంహారక మహాబిరుదూ ఇచ్చి లోకనాథాన్ని సత్కరించారు.

*

కృష్ణశర్మ

# పరివర్తన

అయ్యాగారి నరశింహం

[పూలవనంలో ఒక అంగడి- దాని ముందర 'కవిత అమ్మబడునని వ్రాసిఉంటుంది. ఆ అంగడిలో ఒకచోట చలువరాతి తిన్నెలు, పంజరాలలో చిలుకలు, గోరువంకలు- లోపలకుపోతే చిన్న సరస్సులు—మధ్య జలయంత్రాలు— సరస్సులో రాయంచకొదమలు, పద్మములు- ఒకపెడ పూర్ణ చంద్రుడు- ప్రక్కనుంచి కోయిల కూజితధ్వనులు కావలసి నప్పుడే వినవస్తయి — ఇవే కాకుండా పెట్టెలలో ఏవేవో సరుకులు—

కవి వయస్సు ముప్పై ఉంటుంది. నేత్రాలు నిమీలి తాలు. హృదయస్పందన బరువుగాను, దీర్ఘంగాను ఉంటుంది. కోయిలకూతలు, చిలుక పలుకులు వినకుండా ఆయన భావ సమాధిలో ఉంటాడు.

ఇంతలో ఒక యువకుడు ప్రవేశిస్తాడు. కవి అది గుర్తిం చడు-నీలిగా నిబిడీకృతంగా విషాదఛాయలని ప్రసరిస్తూన్న శ్రావణ మేఘాలని చూస్తూ ఉంటాడు.]

యువ:—అయ్యా! ఏమంటోయి! ఖమ్మాలిశే!

కవి—(దీర్ఘంగా నిట్టూర్చి— యువకుడికేసి అదో మాదిరిగా చూస్తాడు) ఏల విచ్చేసితిరో ఎరిగింపుడయ్యా?

యువ—నాకు కొద్దిగా కవితా సామాగ్రి కావాలి.

కవి—కవితా సామాగ్రియే కావలెన మీకు?

యువ—(విసుగ్గా) దయచేసి మీరు మామూలుగా మాట్లాడండి.

కవి—(విషాదంగా చిరునవ్వు నవ్వుతాడు) మంచిది. లోపలకు విచ్చేయండి ఏమికావాలో చూచుకోవచ్చు.

యువ—(లోపలకుపోయి కూర్చుంటాడు. కవి ఒక్కొక్క పెట్టెను తెరిచి చూపిస్తూ)

కవి—మహాశయా! ఇది నారికేళపాకం— దీనిని కష్టపడి బద్దలు కొడితేగాని లోపలి మాధుర్యం తెలియదు. మరి ఇది ద్రాక్షాపాకం నోటిలో వేసుకొని కొద్దిగా కొరుకుతే చాలు ఆమాధుర్యం వర్ణనాతీతం ఇవి పూర్వకవితా సామాగ్రి లనుకోండి!

యువ—పూర్వంవి వద్దు—ఇప్పటివి చూపండి.

కవి—(ఒక పెట్టెమూత తెరుస్తాడు అందులోంచి మేఘమాలికలు బైలువెడలుతాయి—)ఇవి విషాదమేఘములు విరహార్తుల వార్తలను ప్రియుల కెరుకపరచుట కివి (ఇంకొక పెట్టె తెరిచి) ఇవి కన్నీటికాల్వలు, భగ్నహృదయుల రక్షించు దుప్పటులివి—(ఇంకొక పెట్టె తెరచి) ఇవి అభిసారికల విలాస

నరశింహం

విన్యాసములు - విరహిణుల నిట్టూర్పు గాలులు - ఇవి ప్రేమ పరీక్షణలు, ఇవి ప్రేమజీవుల సరాగసంవాదములు ఇవి ప్రణయ జీవుల హృదయ తంతువులు ఇవి—

(అన్నిపెట్టెలు తెరచి చూపుతాడు కాని ఒక దానిని మాత్రం తెరవడు. దానినుంచి కొద్దిగా రోదనధ్వనులు వినవస్తూ ఉంటాయి.)

యువ—(విసుగ్గా) ఇవేమీ నాకువద్దు. ఉత్తేజిత పరములైనవి నిర్వీర్యస్థితియందున్న జాతికి శక్తినిచ్చేవి ఏమీ లేవూ?

కవి—(విషాదంగా చిరునవ్వునవ్వుతూ) క్షణిక ప్రపంచమందేలనోయి ఉత్తేజితకరములగునవి?

యువ—క్షణిక ప్రపంచమా? కాని ఆపెట్టెలోది ఏమిటో చూపించారు కాదు.

కవి—(కనుబొమలు చిట్లిస్తూ) అదా! ప్రేమ సన్యాసులు, కుక్షింభరులు దౌర్భాగ్యజీవుల రోదనధ్వనులు.

యువ—(పెట్టెదగ్గరకు వెడుతూ) వాటిని కూడా తీయండి.

కవి—(ఆదుర్దాగా) వద్దు వద్దు ఆ అల్పబుద్ధులు. "ప్రణయ హాస్యకళోచితరంగమైన ఈపుడమిని"

యువ—తెరవండి!

కవి—(పెట్టెమీద కూర్చొని) ప్రధనభూమి యొక్క ద్వారు-

మూడు

యువ—వారి రోదనధ్వనులని మూస్పవద్దా? తెర
వండి! ఏమిటో చూద్దాం.

కవి—వద్దు నాయనా! వారి రోదనధ్వనులు భయం
కరాలు. ఈ ప్రశాంతిని, ఈ సౌందర్యాన్ని నాశనం
చేస్తాయి.

యువ—మీ విరహిణుల రోదనధ్వనులు చెయ్యవా?

కవి—(నవ్వుతూ) అవి మధురములు- ఆనందదాయక
ములు, మార్దవములు వీరివె "భౌతిక శుష్క జీవన గ్రాసపు
మేరలని గడచిరాని" జుగుప్సాకరములైన కర్కశధ్వనులు—

యువ—నాకవేశావాలి— లెండి! పెట్టె తెరవండి!
నిర్భాగ్యుల రోదనధ్వనులని వినిపించుకోకుండా ఆకాశరాజ్యాల
లో నివసించే మీ విరహమాధురులు, మీదయి తాపత్రి
వృత్తులు నాకువద్దు తెరవండి మీకళ్ళుకూడా తెరవండి.

కవి—(వద్దు- వద్దు- పెట్టెమీద దిట్టంగా కూర్చుం
టాడు) వారి సౌందర్యధామాన్ని స్మశానంలాగా చేస్తారు.

యువ—(పెట్టెమీదనుంచి కవిని లాగుతూ) వారి
ఆకలి జ్వాలలు మీకు కనిపించడంలేదూ? లెండి! లాభంలేదు
మీ స్వప్నరాజ్యాలలోంచి దిగండి.

కవి—దిగను— నేను దిగను— ఈ నిర్భాగ్యులు నాశ
నం చేస్తారు.

యువ—(బలవంతాన కవినిలాగివేస్తాడు- పెట్టెమూత
తెరువ బడుతుంది)

ప్రక్షింపూత

[అందులోంచి శ్రామికజీవుల రోదనధ్వనులు, ఆకలి జ్వాలలు బైలువెడలుతై - ఆధ్వనులలో చిలుకపలుకులు- కోయిల కూజితాలు, విరహిణుల విలాపాలు వినిపించవు— ఆజ్వాలలో ప్రణయాశ్రువులు- విరహార్తు నిరీక్షణలు—నిట్టూర్పులు-విషాదవులు నశించిపోతాయి-అంతా ఒక టేజ్వాల— అంగడీఅంతా ఒక టేరోదన-రంగమంతా ప్రళయ తాండవం లాగున్నది. అందులో యువకుడు దారి చూపుతున్నాడు, కపి కళ్లుమూసుకుంటున్నాడు.]

---


## వి. వి. రావు అండ్ కో

మెయిన్ రోడ్, రాజమండ్రి.



—నమ్మకమైన వాచీలకు—

వెస్టెండ్—ఫేవరు లూబా వాచీలూ—

యితర కంపెనీ వాచీలు— ప్యానిసీ సామానులూ దొరకు చోటు.

గడియారములు నమ్మకముగా సకాలమునకు రిపేరుచేసి యివ్వగలము.

# సూరి

పైడి వెంకటరావు

గూడెంలో అందరూ చెప్పుకున్నారు, రత్తి కొడుకు నాలుగు రోజులనుంచి కనబడటంలేదని. పాపం రత్తికి ఒకడే ఒక కొడుకు. రత్తి బ్రతకడానికి మూలాధారం కూడా అతడే రెండు సంవత్సరాల క్రితంవరకూ కూలిపనిచేసి కొడుకును పోషించుకొచ్చింది. రెండు సంవత్సరాలనుంచీ, ముసలదాన్ని పోషించడానికి రక్తంకూడ ధారపోస్తున్నాడు సూరి. ఎన్ని విధాల పాటుపడ్డా ఆ రెండు కడుపులూ నిండటమే బహు దుర్లభంగావుంది. కొంతకాలం రైలుదగ్గర కూలిచేశాడు. కొంతకాలం రిక్షాలాగాడు—మరికొంతకాలం రాళ్ళకోరులో పనిచేసాడు ఇన్నివిధాలైన జీవనోపాధులు మార్చుకొన్నా కడుపుమంట చల్లారేమార్గం కనుపించలేదు. రక్తంచొట్లు కార్చినా పొట్టనిండటం లేదు.

రెండుమూడుసార్లు జీవితంమీద విరక్తిచెంది ఆత్మ హత్య చేసుకోవాలని ప్రయత్నించాడు, కాని తన ముసలి తల్లిని—తనను యింతవరకు కష్టపడి పెంచినతల్లిని—జీవితాంతం వరకూ పోషించలేకపోతే తన జీవితాశయం నెరవేరదని ఆలోచించాడు. రత్తికికూడా తెలుసు సూరి తనకోసమే బ్రతుకుతున్నాడని.

మరి నాలుగురోజులు గడిచాయి. సూరిని గురించి ఏమాత్రం భోగట్టాలేదు. భోగట్టా తీసేవాళ్లుకూడా ఎవరూ

లేరు. ఆ పేటలో ఆడవాళ్లు మొగవాళ్లుకూడా తెల్లవారితే కూలికిపోయి, చీకటిపడ్డాక కొంపకిచేరుకునే మనుషులు. రత్తికి ఆఖరికి గంజినీళ్లైనా పోసే దిక్కేలేదు.

ఆరోజు ఆపల్లెలోవున్న జనం అంతా రత్తియింటి ప్రక్కవున్న చింతచెట్టుక్రింద సభజరిపారు. రత్తిని పూటకొకళ్లు చొప్పున పోషించాలని నిర్ణయించుకొన్నారు. ఆరోజు మొదలుకొని ఒకపూట పస్తువున్నా రెండోపూట కొంచెం గంజనీళ్లు దొరుకుతున్నాయి రత్తికి. కాని కడుపుమంటకు మనోవ్యాధి తోడై రత్తి శుష్కించి పోతూంది రోజురోజూ. అప్పటికి సూరి మాయమయి నెలఅయింది. కొడుకు ఏ రైలు క్రిందో, ఏక్రొత్త గోదావరిలోనో పడివుంటాడని నిర్ణయం చేసుకుంది రత్తి.

మధ్యాహ్నం పదకొండు కొట్టారు ఠాణాలో. క్రితం రెండు రోజుల్నించీ రత్తికి తిండిలేదు. నాలుగు రోజులనుంచీ గూడెంలో కూలీలంతా సమ్మెచేశారు. కరువుభత్యాలకని, రత్తిగుడిసె ప్రక్కనవున్న చింతచెట్టుక్రింద జనం అంతా గుమిగూడారు. సమ్మెగురించి చర్చలు జరుపుతున్నారు. ఇంతలో ఖాకీదుస్తుల పోస్టుబంట్రోతు గూడెంలో ప్రవేశించాడు. జనంఅంతా గుసగుసలు ప్రారంభించారు. బంట్రోతు ఆగుంపువద్దకే వచ్చిఆగి మారే రత్తమ్మ ఎవరిక్కడ?—" అన్నాడు.

అగుంపులో రత్తమ్మ ఎవర్రా అని ప్రశ్నలు బయలు

సూరి

దేరాయి. ఒకతను అన్నాడు "రత్తి కామోసు"నని. "దాంతో నీకేంపని?" అన్నాడు మరో ఆసామి. పోస్టుబంట్రోతు "మని యార్డరువుంది'' అనే అనడంతో యింకో అతనులేచి, 'మని యార్డరా? ఎక్కడనుంచి' అని ప్రశ్నించాడు.

"బొంబాయి నుంచి సూరన్న పంపాడు" అన్నాడు పోస్టుబంట్రోతు.

గుంపులోంచి యిద్దరు నిలబడి ఆశ్చర్యంగా "సూరిగాడే! బాబూ ఏంపని చేస్తున్నాడు? బతికే ఉన్నాడా? అన్నారు. పోస్టుబంట్రోతు ఎడ్రెసు చూచి "మిలటరీలో వున్నాడు" అని సమాధానం యిచ్చాడు. అందరూ ఆశ్చర్యంగా చూచారు. ఒక యువకుడు లేచి పోస్టుబంట్రోతు కంటె ముందుగా రత్తిగుడిసెలోకి చొరబడ్డాడు. పడుకొన్న రత్తిని ఒక చరుపు చరిచి "సూరిగాడు మిలిటరీలో చేరాడే" అని పెద్దరంకె వేశాడు. ముసలిది ఖంగారుగా లేచి కూర్చుంది. పోస్టుబంట్రోతు యిరవైరూపాయలు యిచ్చిపోయాడు. ఈ రూపాయలు చూడగానే ఆనందంతో పొంగిపోయింది హృదయం. కాని మరు క్షణంలోనే ఆ హృదయాన్ని విచారం ఆవరించింది. కొడుకు మిలిటరీలో చేరాడని వినడంతోటే, ఒక వేడినిట్టూర్పు విడిచింది. "చావకపోయినా చావుదగ్గరకంట పోయాడు'' అనుకొంది నెమ్మదిగా వినిపించకుండా ఆగూడెం లో ఉన్నవాళ్ళంతావచ్చి రత్తిని పరామర్శచేసి పోతున్నారు కొంతమంది అన్నారు— "మంచిపని చేశాడు యీరోజులలో

మూడు

అదేమంచి పని" అని మరి కొంతమంది అన్నారు. "ఏదో
కలో గంజో త్రాగి యిక్కడ పడుండక చచ్చే కాలం వచ్చి
యుద్ధంలో చేరాడు, ఏం పోయేకాలం' అని.

రత్తికి మనోవేదన ఎక్కువై పోయింది. తిన్న తిండి
సహించడంలేదు. ప్రతినెలా యిరవై రూపాయలు సర్కారు
జీతంలా వస్తూవున్నాయ్ కాని తిండికిలేని కడుపుమంటకన్న
కొడుకు గురించి ఆవేదన రోజురోజుకూ ఎక్కువై పోతూంది.

నాలుగైదు నెలలు గడిచాయి, సూరి దగ్గరనుంచి ఒక
ఉత్తరంవచ్చింది. అతి త్వరలోనే అతనిని దూరదేశం పంపు
తున్నట్లు. రత్తికి ఆసలన్నీ అడుగంటి పోయాయి. తన జీవితం
లో కొడుకుని చూచుకొనే భాగ్యం యికలేదని నిరాశచెం
దింది. రోజూ కొడుకును గురించే కలలు కంటూవుండేది. ఎవ
రైనా యుద్ధపు గొడవలు చెప్పుకుంటూంటే తన కొడుకు
గురించి అడిగి వాళ్ళుచేసే హేళనలతో పిచ్చెక్కి పోయేది.
కొడుక్కి రెండుమూడు ఉత్తరాలు వేసింది జవాబులేదు.

సూరి యుద్ధానికి పోయి రెండు సంవత్సరాలు కా
వచ్చింది. ఒక ఉత్తరంకూడా లేదు. డబ్బుకూడా రావడం
ఆగిపోయింది. కారణం తెలియక కనిపించిన వాళ్ళనందర్నీ
అడిగేది తన కొడుకును గురించి. సరియైనజవాబు ఎవరూ
చెప్పలేదు.

ఆరోజు కాంగ్రెస్ మీటింగు జరుగుతుందని పల్లెలో
జనంఅంతా చెర్వుగట్టుకి చేరుకున్నారు. రత్తికూడా బయలు

సూరి

వేచింది తన కొడుకును గురించి మీటింగులో ఏమైనా చెప్తా తారేమోనని.

మీటింగు జరుగుతోంది. గాంధీ టోపీపెట్టుకొన్న ఒకా యన ఉపన్యాసం యిస్తున్నాడు.-"మన దేశంనుంచి బలమైన వాళ్ళనందర్నీ యుద్ధానికితీసుకపోయారు. బర్మాలోజపానువాడు వాళ్ళందర్నీ చంపేసాడు. అతి కొద్దిరోజులలో జపానుసైన్యం మన దేశంమీదకు రాబోతుంది"—రత్తి పెద్దగంకె వేసింది గుంపులోంచి "అయితే నాకొడుకూ చచ్చిపోయినట్టే"—అని.

రత్తి మంచంపట్టింది. బ్రతకని స్థితిలోకివచ్చింది. జబ్బులో కలవరింపులు కొడుకును గురించి. నీళ్ళుపోస్తే నీళ్ళు కూడా లోపలకు పోటంలేదు.

ఇంకోవారం గడిచింది. పల్లెలో జనంఅంతా జపాను విమానాలు వస్తున్నాయి బాంబులు వేస్తాయని విరగబడి చెప్పుకొంటున్నారు. "రంగంఅంతా వాడివశం చేసుకున్నా డంట రేపో ఎల్లుండో మనవూరు కూడా వస్తాడట—" "అను కొంటూ యిద్దరు రత్తిదడి పక్కనుంచి పోతున్నారు. రత్తి చెవులో ఆమాటలుపడ్డయి. మంచంమీదనుంచి లేఁపోయింది "అయితే నాకొడుకు గురించి వాళ్ళు చెప్తారా బాబూ-" అంటూ——

సాయంత్రం నాల్గుఅయింది. రత్తి పాకముందు ఒక గుర్రపుజట్కా ఆగింది. దాంట్లోంచి ఒక పొడుగాటి సిపాయి

దిగి

కింది కరికాడు చుట్టుప్రక్కల ఉన్న కొంపల్లోంచి జనమంతా వచ్చి గుమిగూడారు అతనిచుట్టూ చిత్రంగా చూడడం ప్రారంభించారు. వాళ్ళల్లోంచి ఒక ముసలమ్మ ముందుకువచ్చి “ఓరి సూరిగా! ఎంతమనిషి వయ్యావురా! పదపద ముందు మీ అమ్మ చచ్చేటట్టుంది” అంటూ చేయిపట్టుకొని గుడిసె లోకి లాక్కు పోయింది. అంత జబ్బులో ఉన్న రత్తి సూరి మాట వినగానే లేచికూర్చుంది. సూరి ఒక్కసారి తల్లిని కౌగలించుకొన్నాడు.

రత్తికి జబ్బునయమయింది. లేచితిరుగుతోంది. సూరిని వళ్ళో కూర్చోపెట్టుకొని తలనిమురుతూ అంది. “నాయనా! ఈ జన్మలో నిన్ను చూడలేననుకొన్నాను —రా— బాబూ కనిపించావు ఒరే అయ్యా! మొన్న పెద్దయుద్ధంలో నువ్వు మాయం అయ్యావనుకున్నానురా” అని అంటూండగానే సూరి అన్నాడు.

“అమ్మా! యుద్ధంలోకి వెళితే చచ్చిపోయినట్టు అనుకొంటారు మనోళ్ళంతా— అదివట్టిబ్రమ. ఇంకా మనదేశం మీదకు యుద్ధంరాలేదుకాని—రంగంలో చీనాయువకులంతా యుద్ధంలోచేరి ఎంత ఉత్సాహంగా పోరాడుతున్నరనుకొన్నావు వాళ్ళదేశాన్ని జపానురాక్షస నోట్లోపడకుండా ప్రాణాలు అర్పిస్తున్నారు. నిజంగా జపాను సైన్యాలు రంగంఅంతా పీనుగులపెంటలా తయారుచేసాయి——“చెప్పుతుండగానే రత్తి

సూరి

ఉంద కొంటే—"నా దగ్గర—ఇపనోళ్ళు వస్తే సేవకు ఉన్న భాగా దొరుకు తుందంటగాదూ—నెల్లాలక్రితం నిజంగా మన పల్లెలో చాలామంది పారిపోయారు- జపానువాడువచ్చి పెద్దపెద్ద బాంబులు వేస్తాడని అయితే వాడింకా మనదేశం రాలేదేమిరా......అని అడుగుతూ వుండగానే సూరి పక్కన నవ్వాడు_ సూరితో కలిసి కూలిపనిచేసిన- పోలయ్య- నారయ్య యింకా పదిమంది వచ్చారు సూరిని పరామర్శ చేయడానికని- సూరి చెపుతున్న మాటలువింటూ కూర్చుండి పోయారు. సూరి చెపుతున్నాడు "ప్రపంచంలో జపానువా డంత చెడ్డవాడు యింకొకడు లేడు. నిజంగా బర్మాలో వాడు చేసినపనులు చెప్పితే మీరంతా ఆశ్చర్యపోతారు. ప్రజల్ని కుప్పలు కుప్పలుగా చంపేసి పీనుగుపెంటల్ని నాలుగైదురోజు లుదాకా కాల్చారు. ఆడవాళ్లని చెరిచారు. పిల్లల్ని బలవంతాన ఓడలు ఎక్కించారు పేచీపెట్టిన పిల్లల్ని కాల్చి చంపేసారు. దొరికిపోయిన సైనికుల్ని చిత్రవధలు చేసారు. యివన్నీ మాకు ఓడఎక్కేక తెలిస్తాయి." సూరి యుద్ధంనుంచి వచ్చి నాలుగు రోజులయింది. గూడెంలో అంతా చెప్పుకున్నారు. "రత్తిగాడుకు షరాలంలోకి వెళ్ళివచ్చాడు. దొరలా తయారయ్యా"డని.

—।—

ప్రభు

# డిగ్నిటీ

శ్రీ శివరావు

[కృష్ణారావు, 29 వయస్సు — మునిసిపల్ ఆఫీసులో పని — రాధ అతని భార్య, 20 వయస్సు — విశాల నేత్రాలు — అందమైన యువతి, స్థలం — ప్రవసారా రాధ కుర్చీలో కూర్చొని పేపరు చూస్తుంటుంది. కృష్ణారావు ఆఫీసు నుంచి వస్తాడు — వేళ రాత్రి 8 గంటలు]

కృష్ణారావు — (చేతిలో కాగితాలు టేబిలుమీద విసిరి డామిట్! డస్ట్‌జాకెట్ కోటువిప్పి మరోమూలకు విసరి ఈజీచైరులో కూలబడతాడు)

రాధ — ఏమండీ వేగంగా వచ్చేశారు!

కృ — నుదుటమీద చెమట గుమాలుతో తుడుచుకుంటూ ఉంటాడు.

రాధ — ఏమండీ, వంట్లో బాగులేదు.

కృ — జీవితమే బాగులేదు.

రాధ — ఇప్పుడే మొచ్చింది.

కృ — రావడం కాదు, ఏం పోయిందను

రాధ — ఏం పోయింది.

కృ — ఉద్యోగం పోయింది.

రాధ — [దీనంగా] ఆడేసుకుంటుంది—

రాధ—ఏం జరిగిందో చెప్పండి.

కృ—పరాభవం జరిగింది. కమీషనరు పదిమందిలోనూ నన్ను ఇడియట్ అన్నారు. అధికారం ఉందని గుమాస్తాలను అవమాన పర్చడం ఆఫీసర్లకి అలవాటయి పోయింది. ఆఫీసుపనిలో లోపముంటే మమ్మల్ని దండించాలికాని, గుమస్తా అనాడీలని తిడితే సహిస్తామా, వెంటనే నౌఖరీకి రాజీనామా యిచ్చాను.

రాధ—రాజీనామాయే?

కృ—అవును రాధా. రాజీనామా, గౌరవమైన ఉద్యోగము ఉత్త వెధవ క్రిందయినా చేస్తానుగాని, బానిసత్వమనేది మినిస్టరు పదవి వచ్చినా చెయ్యను.

రాధ—ఇకముందు జీవితం ఎలాగ.

కృ—ఆత్మహత్య, అది చాల బాగుంటుందని నా సలహా. స్వాతంత్ర్యం మనిషికి చాలా పవిత్రమైన వస్తువ. అది లేనప్పుడు చావడానికి సిద్ధబడాలి.

రాధ—[కళ్ళంటనీళ్ళు పెట్టుకుంటుంది.]

కృ—రాధా ఏడవకు, ఈ గౌరవం ఈ అవమానం భరించడం కన్న చావు మేలన్నాను. ఈ దరిద్ర భారత దేశంలో ఎంతమంది భారతీయులు కూడులేక గూడులేక పేరులేక ఉనికిలేక దుఃఖం నిరాశతో జీవిస్తున్నారు. అందులో మనం ఒకటి.

శివరావు

రాధ—దీనికి ఒహార్ని అనవలసిన పనిలేదు. కర్మ, దైవవిధి.

కృ—పిచ్చిపిల్లా! కర్మవిధి, నాన్ సెన్సు. వీటికి మానవజీవితానికి ఏమీ సంబంధంలేదు- లక్షాధికారి భిక్షాధికారి అవడము భిక్షాధికారి లక్షాధికారి అవడం ఇది కేవలము మానవ నిర్మితం.

రాధా—అయితే మన భవిష్యత్ జీవితానికి ఆధారం లేదా!

కృ—ఎందుకు లేదు. కాయకష్టంవల్ల జీవించుదాం.

రాధ—కష్టానికి యివిరోజులు కావు అని ఈరోజు తెలిసికొన్నాను. కష్టానికి ప్రతిఫలంలేదు.

కృ—ఎవరూ నన్ను ఇడియటు అనకపోవడమే ప్రతిఫలం

రాధ—అయితే రేపు మీరు ఆఫీసుకు వెళ్ళడం అవసరం లేదు-

కృ—రేపేకాదు ఎన్నడూ వెళ్ళడం అవసరంలేదు. రేపటి నుంచి రిక్షాలాగుతాను కూలిపని చేస్తాను.

రాధ—అయ్యో రిక్షా లాగుతారా?

కృ—ఒక ఆఫీసరుయొక్క అధికారానికి గౌరవాన్ని బలిఇచ్చి జీవించేకన్న, కూలీగా కాయకష్టంవల్ల జీవించడము మానవత్వానికి స్వభావం

రాధ—బి. ఏ. ప్యాసయి కూలిపని చేస్తారా.

కృ—అది నాతప్పుకాదు కద- నా బి. ఏ చదువుకు- నా రెండు అక్షరాల డిగ్రీలకు— ప్రపంచం విలువకట్టలేదు-

[illegible]

గాచదువు వినియోగించుకొనే అవసరము లోకానికి లేదు— ఇది నా నేరంకాదు.

రాధ——మీరు పెద్దింటిలో పుట్టారు- నేనూ పెద్దింటి పిల్లని— గౌరవంగా జీవిస్తున్నాం చూడండి—

కృ——గౌరవమనేది ప్రపంచకోసం కాదు, జీవితం కోసము కాదు, మనఆత్మ శుద్ధికోసం, ఆత్మగౌరవంలేని జీవితం వ్యర్థం.

రాధ——కుటుంబం అందరం కష్టపడడానికి ఏదైనా పరిశ్రమ పెట్టండి.

కృ——అందుకు ధనం చాలా ఉండాలి.

రాధ——నాఅలంకారాలు ఉన్నాయికావు, అమ్మండి.

కృ——రాధా! నిన్ను నేను అభినందిస్తున్నాను. ఈకాలములో నిజంగా భార్య అలంకారాలు ఇవ్వడంఅన్నది మెచ్చ తగ్గ విషయమే, స్త్రీ మగవాడితో కాపరం చేస్తూందీ అంటే, నగలకోసం, నాణ్యములకోసమేఅని చెప్పాలి. రాధా నీది స్త్రీధనం, నాకది అవసరంలేదు. దేవుడు చదువుకన్న ప్రపంచానికి పనికివచ్చే దేహశక్తి ప్రసాదించాడు. దాన్ని వినియోగించి, కుటుంబ పోషణ చేస్తాను. నేను కాఫీ విడిచిపెడతాను ఈరోజు దగ్గర నుంచి—

రాధ—నేనూ విడిచి పెడతాను.

కృ—అదిగో సిగరెట్టుకూడా విడిచి పెడతాను.

రాధ—బ్రతకడానికి అవశ్యకమైనవి తప్ప మిగతావన్నీ విసర్జిస్తాను.

కృ—ఇంట్లో రాట్నం పెట్టు.

రాధ—తప్పకుండా మనం తీసిన దారముతో బట్టలు నేసికొని కట్టుకోవాలి.

కృ—హేండ్ మేడ్ పేపరు తయారు చెయ్యాలి.

రాధ—తయారుచేసి దానిమీద మీ వ్యాసాలు, మీరచనలు వేసి ప్రజానీకంలో విడిచిపెట్టి విజ్ఞానంకలిగించండి.

కృ—స్వతంత్ర జీవితంలో పరమార్థం తెలుసుకుంటాను— ఉద్యోగస్థులు కన్నూమిన్నూ తెలియకుండా చీటికి మాటికి కారుకూతలు కూస్తే ఆ చీవాట్లు తింటూ జీవించేకన్నా దినానికి అర్థరూపాయి తెచ్చుకొని కాయకష్టంవల్ల ఉప్పుతిని జీవించడము గొప్ప అని లోకానికి చాటుతాను.

రాధ—మనసంసారంలో అన్నిఖర్చులు తగ్గిద్దాం.

కృ—నిగ్రహశక్తివుంటే మానవుడు దేనినైనా జయించగలడు.

రాధ—భోజనానికి లేవండి.

[తెర]

2 వ సీను.

[మధ్యాహ్నం 12 గం॥ ఎండ ఎలాగుంది మహా తీవ్రంగా ఉంది, రిక్షాలు, బళ్ళు, జట్కాలు, నిలిచే స్థలము, కృష్ణారావు ముతకకొరా ఖద్దరుపంచ ఖద్దరు లాల్చీ, ఖద్దరుటోపీ, రిక్షాముందు కమీషనరు నిలుచుంటాడు

కమీషనరు—అరే రిక్షా!

(గబగబ పదిమంది రిక్షావాళ్ళు వస్తారు)

కమీషనరు—మీరు ఎన్నిసార్లు చెప్పినా దారిలో రిక్షాలు పెడతారేమిట్రా.

కృ—రిక్షా వాలాకూడా ఒకసిటిజనే, వాడికి రూల్సు, రెగ్యులేషన్సు మీ ఆఫీసువాళ్ళకంటె బాగా తెలుసును. ఇది బండ్లునిలచే చోటు, అదిగో బోర్డు చూడండి—

కమీ—(తీవ్రంగా చూచి) ఓ, యు, కృష్ణారావు—

కృ—మునిసిపల్ ఆఫీసులో పనిచేసే బానిస కృష్ణారావు చచ్చిపోయాడు. ఇతను కొత్త కృష్ణారావు స్వతంత్రజీవి.

కమీ—(ఆశ్చర్యంతో) మీరు రిక్షా వ్యాపారం......

కృ—వ్యాపారంకాదండి, మీబోటి ఆఫీసర్లని, ధనవంతులని యిందులో కూచోబెట్టి తిప్పి, ఆయిచ్చిన డబ్బుతో సంసారం నడుపుతానండి.

కమీ—నో, కృష్ణారావు, మీరు రిక్షాలాగడం ఏమిటి?

కృ—లేదండీ, నేను [illegible] రిక్షా తోలుస్తాను— బి.ఏ. ప్యాసయ్యాను చూపించి— కాబట్టి మిగతా వాళ్ళకంటె నేను చాలా జాగ్రత్తగా లాగుతాను. నేను ఆంధ్రా యూనివర్శిటీలో గ్రాడ్యుయేట్ని అయ్యాను. ఆటీనియన్ అల్లాప్పట్టి రిక్షా చాలా [illegible]గనుగా లాగుతాను.

కమీ—ఎన్నాళ్ళనుంచి ఈపని చేస్తున్నారు.

కృ—యివాళే ప్రారంభించానండి. మొదటి బోణీ మీదే నండి, దయచెయ్యండి, మిమ్మల్ని ఆఫీసుకి దిగబెడతాను.

కమీ...ఎంత పుచ్చుకొంటారు.

కృ—మీ దయ, పరిగణవులు, ధనవంతులు. నెల అయేసరికి ఖచ్చితంగా అయిదువందలు వ్రాచేస్తారు. నేను ఈ రిక్షాకు దినానికి ఒక రూపాయి అద్దియివ్వాలి.

కమీ...ఏమిటి ఒక రూపాయి అద్దా, అరసాలు కదూ!

కృ—రిక్షాలను సప్లయిచేసే కాంట్రాక్టరు, నేను బి. ఏ. ప్యాస్ అయ్యానని రూపాయికి తక్కువ యివ్వనన్నాడండి- పంచెయ్యడం, సోమవంతులు, వాళ్ళు చెప్పినట్లు వినాలి. లేకపోతే కార్మిక వర్గానికి యిలాగా గతిలేదు.

కమీ...మీ సంసారానికి రోజూ ఎంత ఉండాలి.

కృ...దినానికి అర్ధరూపాయి ఉంటే, చాలునండి.

కమీ—మరేదైనా ఉద్యోగం చెయ్యలేకపోయారూ.

కృ—ఏం ఉద్యోగాలండి, ఇడియట్స్ ఉద్యోగాలు చేస్తారని మీరే నాకుపాఠం బోధపరిచారు, ఇడియట్ అని పించికొని గుమస్తాపని చేసేకన్న, ఈవృత్తి గౌరవంగా భావించి స్వీకరించాను.

కమి—ఈవృత్తివల్ల మీకేకాకుండా మిగతా గ్రాడ్యుయేట్లకు యూనివెర్శిటీవారికి అగౌరవం కలుగుతుంది.

కృ—ఎప్పటికీకలుగదు, మీరుదురభిప్రాయం పడుతున్నారు.

కమి—ఆంధ్రాయూనివెర్శిటీలో ప్యాసయి ఆఖరకు రిక్షా లాగుతారా.

కృ—ఏంచెయ్యమంటారు, ఏకోత్తరాభివృద్ధిగా వందలకొలది గ్రాడ్యుయేట్లని తయారు చేసి పారేస్తూంది.
వాళ్లెందుకు పనికిరారు, ముప్పయి రూపాయలు గుమస్తాపనికి తప్ప—

కమి—మిగతా పనులు ఏవీలేవూ?

కృ—యింటికిపనికివచ్చే పనిగాని ఏమీఉండదు. మనపనులు మనకి చేసుకోవడంరాదు. చిల్లర పరిశ్రమలు దైనిక జీవితానికి పనికివచ్చే వస్తువులు తయారు చేసుకోవడం కూడా తెలియదండి ఒక్క ముప్పయి రూపాయలు గుమస్తా పనికి తప్ప మాచదువులు ఎందుకొచ్చిన చదువులు, తెల్లబట్టమీద నల్లసిరాచుక్క పడితే దాన్ని వదిలించుకోవడంకూడా తెలియని చదువు—

కమీ—(రెండుకళ్లూ విప్పి కృష్ణారావువంక చూస్తాడు)

కృ—(వంటిమీద చమట ఖద్దరుబట్ట పీల్చింది)

కమీ—నేను పశ్చాత్తాపడుతున్నాను. నాతప్పు నేను తెలుసుకొన్నాను. నీలో ఈవిచిత్ర పరిణామానికి నేనే కారణభూతుణ్ని అని గ్రహించాను. కృష్ణారావు ఉద్యోగపదవిలో కళ్ళు తెలియకుండా అధికారవిజృంభణ చేసాను. క్షమించు, మళ్ళా నీఉద్యోగం నువ్వు స్వీకరించు.

కృ—మీలో కలిగిన ఈపరివర్తనానికి నాధన్యవాదాలు — ఒక్కసారి రిక్షాలో కూచోండి, మెయిన్ రోడ్డుమీదుగా బజారులోంచి మిమ్మల్ని ఆఫీసుకి తీసుకుపోతాను. అక్కడే మళ్ళా ఆర్డరు తీసుకొంటాను.

కమీ—నేను రాను.

కృ—రానంటె నేను ఉద్యోగం స్వీకరించను.

కమీ—గట్టిచిక్కు తెచ్చావే.

కృ—నేనే మళ్ళా ఉద్యోగం చెయ్యాలంటె పోయి రిక్షాలో కూచోవాలి అంతే.

కమీ—(రిక్షాలో కూచొంటాడు)

కృ—(రిక్షాలాగుతుంటాడు. మిగతారిక్షావాళ్లు వెంట నడుస్తూ ఉంటారు)

సమాప్తి

రిక్షా మెయిన్‌రోడ్డుగుండా వెడుతూఉంటుంది. కృష్ణారావు రెండుచేతులతో రిక్షా దండెలు పట్టుకొని లాగుతూఉంటాడు. ప్రజలంతా వింతగా చూస్తూఉంటారు. రిక్షా బజారులోనుంచి వెళుతూఉంటుంది, కృష్ణారావుకి "జై" కమిషనరుకి "ఛీ" అని బాలురు కేకలు- కొంతమంది రాళ్ళు విసరుతారు కమిషనరుకి తగలకుండా కృష్ణారావు కాపాడుతాడు-

గుంపుగుంపులుగా జనం-

కృష్ణారావు ఉపన్యాసం యిస్తూఉంటాడు-

ఊరేగింపులు- సభలు- దృశ్యం నడుస్తూఉంటుంది.

తెర. .......... ..

★


ఆంధ్రప్రభ

తీవ్రవిమర్శలకు—

సముజ్జ్వల వ్యాఖ్యలకు—

సమగ్ర వార్తలకు—

ఏకైక దినపత్రిక.

# అర్పణ

మురా

ఆదినం జపాన్ విమానాలు పురిచేన్ నగరాన్ని బాంబులతో ధ్వంసంచేసి పారేశాయి. మర్నాడు చాంకింగ్ పక్కపల్లెటూళ్ళు నాశనం చేయబడ్డాయని చీనా మిలటరీ హెడ్ క్వార్టర్సులో తెలిసింది.

62 వ చీనా రెజిమెంటు పంపబడింది.

చాంకింగ్ ప్రక్కనున్న వరిపొలంలోంచి వస్తున్నాడు. లీ-చో చేతులో రైఫిలే పక్కనే వేళ్ళాడేకిట్ బ్యాగ్ వాటరు కెటిల్ ...

లీ-చోకి పద్ధెనిమిదో సంవత్సరం. యుద్ధదళంలో చేరి మూడేళ్ళయింది. అతనెప్పటినుంచి నడుస్తున్నాడో? ఎంతసేపయి అన్నం తిన్నాడో ఎంతదూరం నడిచాడో అతనికే తెలీదు. ఆవరిపొలంలోకివచ్చి స్పృహతప్పి పడిపోయాడు ఆయాసంవల్ల. అతను కన్నులు విప్పిచూశాడు.

ఒక చక్కని అమ్మాయి నీరు అతనిగొంతుకలో పోస్తోంది. గుండ్రని మొహం. చక్కని నీలిరంగుకళ్ళు, ప్రాక్ తొడుక్కొనివుంది. గాలికి ఆమె ముంగురులు ఎగిరి అతని మొహంమీద పడి ఉపచారాలు చేస్తున్నాయి.

లీ-చో తేరుకున్న తర్వాత ఆమె నడిగాడు. ఆమె తన సంగతంతా చెప్పింది. ఆమెపేరు 'లియూనా' తండ్రి యుద్ధం

లో చేరాడు. తల్లిలేదు. పినతండ్రి, పినతల్లి సంరక్షకులు. ఆమెకు పదహారో యేడు, చక్కగా సంగీతం పాడగలదు. వంట బాగా చేస్తుంది. బొమ్మలు గీస్తుంది. బియ్యపుగింజలమీద, చిన్న చిన్న పాత్రలమీద అక్షరాలు వ్రాస్తుంది. దుర్భిణీయంత్రంతో చూస్తే తప్ప అవి కనబడవు. ఆమెను సంరక్షకులు యమయాతన పెడ్తూ యున్నారు. 50 నాణేలు యిస్తే ఆమె పినతండ్రి యిచ్చేస్తాడుట ఎవరికైనాను,

"లీ-చో నన్ను నీతో తీసుకువెళ్ళిపో" అంది ఆమె జాలిగా.

"లియోనా! నాతో వచ్చి ఏంచేస్తావు!"

"నీకు వంటచేసి పెడ్తాను. సేవచేస్తాను.
నిన్ను పెండ్లి చేసుకుంటాను."

"లియో; సైనికుడికి భార్యెందుకు"

లీ! నేనుకూడా నీతో యుద్ధరంగాల్లో
తిరుగుతాను, నేనీ నరకకూపంలో
వుండలేను, నాకొరకైనా
50 నాణాలు యిచ్చి తీసుకువెళ్లు"

"50 నాణాలే! నీవల్ల నాకేమి లాభం?"

"లీ-చో! నేను కష్టపడి, పోనీ, నీడబ్బు తిరిగి నీకు యిచ్చేస్తాను కొన్నాళ్ళల్లో, ప్రస్తుతం నన్ను చెఱ తప్పించు."

ఆమె అనేకవిధాల బ్రతిమాలింది. ఆమధ్యాహ్నమే జపాన్ విమానాలా నగరాన్ని ధ్వంసం చేస్తాయి.

ముఘా

చీనా మిలిటరీ కేంద్రాల కొకచోటినుండి మరొకచోటికి వార్తలు పోవటంలేదు. మార్గంలోనే జపాను సైన్యాలకు దొరికి పోతున్నారు చారులు. రహస్య మిలిటరీ సంకేతాలు గమ్యస్థానాలకు చేరటం కష్టమై పోయింది.

లీచో ఆలోచించాడు. లియోనా అందమైనపిల్ల. తననుకోరివచ్చి వరించింది. చక్కని గాయకురాలు, అతి సుందరమైన ఆకన్యతో తానేమి సుఖం అనుభవించగలడు! నిత్యం మృత్యువు భీషణాలాలసతతో మీదకురికే యీభీషణ సంగ్రామరంగంలో, తనేమి ఆమె క్షేమంచూడగలడు. కేవలం ప్రేమతో, మోహంతో, ఆమెపై వాంఛతో, తనసైనిక ధర్మాల్ని. దేశసేవను విస్మరించి బ్రతుకగలడా?

ఏటన్నిటికన్నా ఉత్తమమైన ఉపాయం ఛట్టునస్ఫురించిందతనికి—

వెంటనే లియోనా పినతండ్రి వద్దకువెళ్ళి మాట్లాడి బేరం ఫైసలు చేసుకున్నాడు. ఆసాయంత్రమే లియోనాను తీసుకుని హుటాహుటీని 62వ చీనా రెజిమెంటు కేంద్రస్థానానికి జేరాడు.

ఆఅర్ధరాత్రిసమయములో కమాండరును లేపాడు. లియోనాను గురించి సంగతులన్నీ చెప్పాడు.

కమాండర్, లీచో కొంతసేపు రహస్యంగా మాట్లాడేరు. లీచో తనకు లియోనా యిచ్చిన కొన్ని బియ్యపుగింజలు చూపాడు.

మూడు

కమాండరుకు అర్థం కాలేదు. లీచో మర్భిణీ యంత్రంతో కమాండరు కళ్ళు తెరిచాడు. ఒక్కొక్క బియ్యపు గింజమీద నల్లటి అక్షరాలున్నాయి.

కమాండరుకి అర్థమైపోయింది. మర్నాడు ఉదయం మిలిటరీ విధులతో, గౌరవాలతో లెఫ్టినెంట్ 4 లీచో లియోనాను అక్కడే పెండ్లిచేసుకున్నాడు.

అప్పుడయినుండీ లియోనాకు ఊపిరి పీల్చడానికికూడా వ్యవధిలేని పనిగల్గింది. నాణెములమీద, చొక్కా గుండీల మీద, గ్లాసులమీద వార్తలు వ్రాయటం ఆమెపని.

ఆసంకేతాక్షరాలు దుర్భిణీ యంత్రాలకుకూడ కనబడనంత చిన్నవి.

చీనా మిలిటరీ కేంద్రాల ఒకచోటనుండి మరొక చోటకి వార్తలు సులభంగా చేరుతున్నాయి— లియోనా లలితకళ- యుద్ధరంగంలో క్లిష్టపరిస్థితులలో ఉపకరించింది.

లీచో, దుష్కరసమస్యను పరిష్కరించగల్గాడు—

ఆమెను పెండ్లియాడి-

ఆమెను యుద్ధదళాని కర్పించి—

ఆమెను వీరపత్నినిచేసి—

ఆమెను జపాను రహస్యదళాలకు గుండె

బెదరుగా చేసి-

లీచో ధన్యుడు, లియోనాధన్యురాలు.

★

మురా

# కామ్రేడ్ లేఖలు ★

“భట్”

కామ్రేడ్ !

కవిత్వానికి ఎంతశక్తివుందో? అది జనుల్లో ఎలాప్రచారం చెయ్యకలదో యీనాటికైనా మనం గుర్తించటం చాలా ముదావహం...

ఇతర దేశాల్లో కవిత్వం ప్రజల్లో ఎటువంటి చైతన్యం కలిగించిందో, దానిపరిమాణం, పరిణామం మీకు తెలుసుననే నావిశ్వాసం.

అసలే నిర్వీర్యమైన జాతిని యింకాశక్తిహీనుల్ని, బద్ధకస్తుల్ని, చేస్తున్నాయి నేటి రచనల్లో చాలాభాగం.
ప్రజల్ని నడిపించేవీ, సంస్కరించేవీ, రచనలుకావాలినేడు.

ధనికవర్గపు దాగుడుమూతలూ, పెట్టుబడిదారుల పెద్ద మీసాలూ, చకోరాక్షి చంపలనునుపూ, కాదు మనకు కావలసింది. శ్రమజీవుల ఎముకలరాపిడి—చప్పుడు, పేదకా, ర్షకుని గుండెల అదురుగుదల, ఆకటితో అల్లాడే అనాథుల ఆర్తనాదాల పిలుపూ, కావాలి—వ్రాయాలి—చిత్రించాలి.
అంతేకాని—పిట్టల అరుపూ, ప్రియురాలి పిలుపూ, పూర్ణిమ చంద్రుని తెలుపూ, ఆకాశములోని నలుపూఇక్కడకాదు.

గుండెల్లోని మెరుపు, ఇతరులు తొక్కిచేసిన, నలుపు—గుండెలమీదఇనప పాదాలతో బలవంతులూ ధనవంతులూ తొక్కిచేసిన గాయపు మచ్చ—దానినలుపు అదే వర్ణించాలి నేడు.

సంఘుంపరంగా మతం పేరిట జరిగే ఘోరాలను చిత్రిం
చాలి నేడు. అందం జిలుగూ పనివాడితనం, సిమ్మెంటుపోతస
మాసాలపేర్లూ, కూర్పూ తీర్పు మనకు వద్దు.

తోటిమానవుని బాధను, సాటిమానవుడు, తెలుసు
కోవాలి. ఆరక్త సందేశాన్ని గుండెలకు పట్టించుకోవాలి.
ఇంకా ప్రపంచాన్ని చూడని, ఎఱుగని. నిద్రిపోయ్యే సోద
రులను మేల్కొల్పాలి. వారి నరనరాలకు, మన బలహీన
త్వం, నిస్సహాయత్వం, అస్వతంత్రతా, తెలిపి, మేలుకొలుపు
లుపాడాలి. అణగతొక్కబడిన జాతుల ఆర్తనాదాలు వినిపిం
చాలి, ఆకలిచిచ్చు నగ్నస్వరూపం, చిత్రించాలి. ఆరక్తకవా
టం తెరిచి, అందులో బుసలుకొట్టే దరిద్రుల విలయతాండ
వంచూడాలి—చూపించాలి.

చెట్లను—పక్షులనూ—జంతువులనూ— ప్రకృతినీ,
కడకు సాటిమానవులనూ ఉపయోగించుకొంటున్నారు.
మేధాశక్తి అనబడే విజ్ఞానం దగాకుపేరైన తెలివి, గౌరవం
అనబడే మోసం, వీటిసాయంతో మానవుడు రక్తాన్ని రం
గరించి చెమటబొట్ల రూపంతో పైకి వెలువస్తూ తనశ్రమ
యొక్క విలువను తెలుసుకోలేక యజమాని బానిసలా చూ
స్తోన్నా, అతివిశ్వాసంగా మెలుగుతూ, నెత్తిమీద కొట్టిన
గొడ్డీ, భక్తి కనబరుస్తూ, తమ జీవితాల్ని బలియిచ్చిన, బీద
కార్మిక, కర్షక జీవితాలను సృష్టించాలి.

పైనుంచికారే వర్షం, క్రిందునుంచి పారేపరూ అనా
రోగ్యాన్ని వెదజల్లే వారిచుట్టూ పరిక్కల వాతావరణం వా
రి అర్థాకలి భోజనమూ, కాడు కాదు బ్రతకడంకోసం వారు

భట్

త్రాగే గంజినీళ్ళూ ఏవిధమైన సహకారమూ వైద్యసహాయ
మూ లేనివారి నిత్యజీవితమూ, తలుస్తే—ఊహిస్తే, తరుగని
గుండె తడికాని కళ్ళూ బహుశః లోహనిర్మితాలై యుండాలి.
వీరికి దీక్షనివ్వాలి- సరియైన ప్రచారం చెయ్యాలి, వారిని
సంస్కరించాలి. వారి హక్కులను, వారుగుర్తించుకొనే టట్లు
చేయాలి. వక్రమార్గాలకు వారిని త్రిప్పకూడదు. మనం
తప్పటడుగులు వెయ్యకూడదు. మనస్వాంతో ఉపయోగాలకు
వారిని ఉపయోగించకూడదు. మన శ్రమ పండేరోజూ, వారి
భాగ్యరేఖ వికసించేదినం ఎప్పుడు వస్తుందో?

ఎన్ని మిల్లులలో రక్తనైవేద్యాలు ఎన్నచేలల్లో సరి
హద్దుతగాదాల బలిదానాలు, ఎన్నిచోట్ల విషజ్వాల ఆహు
తులు, ఈఅధికసంఖ్యాకులైన అమాయకులకు ముక్తి
ఎప్పుడు? సరిగా భుక్తిగడిచే దెప్పుడు!!!

సహజమానవ స్వభావాన్ని బాగా గుర్తించాలి.
సామాజిక జీవనంలో వుండేవారి బాధల్ని గాధల్నిసరిగా చి
త్రించాలి. నిర్దాక్షిణ్యంగా వారినిహింసించేనొన్న పలుకుబడులు
నూ, ప్రాబల్యాలునూ, గల. అధికారాలబారినుంచి వారిని
కాపాడాలి—రక్షించాలి—అదిమన కర్తవ్యం.

జ్యోతిర్మండలంలో కాదు, మనదృష్టి...ఎన్నో అన్యా
యాల అడుగున నలిగి నాశనమౌతోన్న అభాగ్యులమీద
ప్రసరించాలి...అంధకారంలో అల్లాడుతోన్న వారికి వెలుగు
బాటచూపించాలి...వారి నికృష్టజీవితాలను రచించాలి...
వారిఆర్తనాదాలు వినిపించాలి—కురిపించాలి.

భారత దేశ దాస్య విమోచనకు
ఏకైక మార్గం

## శుద్ధ ఖద్దరు

ఇంతవరకూ నాజూకు లేదని నిర్లక్ష్యంచేసారు !

శాస్త్రయుక్తమైన ఖద్దరులో—మిల్లుబట్టలను మించిన నాజూకు—సిల్కుచీరలు, చాపులు, షర్టింగులు—ప్రింటింగ్ లో ఎన్నో- చక్కటి టేబిలు, గుడ్డలు, డోరు కర్టనులు—యింకా మీ కేం కావలసినా—

**కె. యస్. రాజు**
ఖద్దరు స్టోర్సు
మెయినురోడ్డు, రాజమండ్రి.

---

## లక్ష్మీవిలాస్ కాఫీ హోటలు

పరిశుభ్రమైన పదార్థములకు లక్ష్మీవిలాస్—
ఆరోగ్యకరమైనవస్తువులమీద శుచిగాతయారు చేయుటకు లక్ష్మీవిలాస్—
నేతితో అన్నిరకముల సామానులు అల్పాహార విందులకు సప్లయి చేయబడును.

ఒకసారి దయచెయ్యండి!

ప్రొప్రైటరు
**ఇన్నమూరి చెంచయ్య**
మెయిన్ రోడ్, రాజమండ్రి.

మూడు అమోఘమైన మందులు:—

* స్వామీస్ బాలజీవన్
* స్వామీస్ సీతమలామా
* స్వామీస్ అమృతప్రాస్

## అశ్వనీ కుమార ఫార్మసి

నరసాపురం,

ప. గోదావరి.

ఏజంట్స్. అండ్ స్టాకిస్ట్స్—

ది బెంగుళూరు సిటీ డ్రగ్ మార్ట్.

పోస్టు గేట్: : రాజమండ్రి

## మోడరన్ హిందూ హొటల్

బోర్డింగ్ —*—*— లాడ్జింగ్

చిరకాలమునుండి రాజమహేంద్రవరమున ప్రసిద్ధి గాంచిన హోటల్—బాటసారుల సౌకర్యమునకు సమస్థమైన ఏర్పాట్లతో—వెలుతురు—గాలి— విశేషముగాగల బసలు—సర్వకాలములయందు, భోజన ఫలహారాది సౌకర్యములతో ఏర్పాటు చేయుదుము- ఒకసారి మా భవనమునకు తప్పక దయచేయవలెను.

ప్రొప్రైటర్: జి. వరదారావు

ఇన్నీసు పేట, రాజమండ్రి.

# ★ గర్భరక్షిణి ★

ఈ తైలము గర్భిణీస్త్రీలు గర్భము ధరించినది లగాయితు ప్రసవమగువరకూ ఉదయ సాయంత్రముల యందు కొన్ని చుక్కలు గర్భమునకు రాసుకొనినయెడల కడుపులోని పోట్లు, పిండము తిరగకుండుట, పిండము తిరుగపోవుటచే కలుగునట్టి కడుపు బిగపెట్టుట ఆయాసము మొదలయిన బాధలను తగ్గించుటయేగాక, గర్భస్రావము, గర్భవిఛ్ఛిత్తులను కలుగనియ్యక గర్భస్థశిశువును కాపాడి ఆరోగ్యమయిన శిశువుల కనునట్లుచేయును. గర్భము నిలువదని తోచినపుడు గంట గంటకు నాలుగైదు చుక్కలు గర్భమునకు రాయుచుండిన గర్భము నిలుచును. బుడ్డి 1కి రూ 1—8—0

రాజవైద్య, పొన్నాడ భాస్కరం అండ్ బ్రదర్సు
ప్రొప్రైటర్సు, ఆయుర్వేదభవనం, రాజమండ్రీ.

---



## దుర్గా ఫాన్సీ స్టోర్సు

ప్రఖ్యాతిగాంచిన పాపు—
వెస్టండ్ వాచీలు—ఫ్యాన్సీ సామానులు
చవకగా దొరుకును—
వెస్టండ్ గడియారములనే వాడుడు—
ప్రొప్రయిటరు,
**జి. వి. యస్. రావు**
మెయిన్ రోడ్డు రాజమండ్రి.


---